సంపూర్ణ ఆరోగ్యం పొందండి
కలముల బలహీనతకు ప్రత్యేక గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పెండ్లి, సుఖము— పెండ్లి తర్వాత సంప్రదించండి డా. రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధీ నగరం విజయవాడ— 3 ఫోన్ : 74658
సంప్రతింపు వేళలు : ప్రా. 8 నుండి రాత్రి 9.30 వరకు
(ఆదివారముకూడా సంప్రతి పనిచేయును)

ఉదయం ...
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA
304411
విజయవాడ
సోమవారం
18-3-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. No. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం : 60
సంచిక : 339
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆరోగ్యకరము, పుష్టికరము అయిన సరియైన ఇంధనం
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & ఆహారము
పాలన
ఔషధాలయం-ఛాత
కలకత్తా-40
కంపెనీ యొక్క ప్రాంతీయ గుర్తు

రాజకీయాలకు అతీతంగా విద్యా సంస్థలు : ముఖ్యమంత్రి విజ్ఞప్తి : ప్రయివేట్ కళాశాలలపై అదుపునకు ఆర్డినెన్స్ జారీకి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: విద్యాసంస్థలలో రాజకీయాలు ప్రవేశించకుండా ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శనివారాయంత్రం ఇక్కడ ఉద్బోధించారు.

కొన్ని ప్రయివేటు కళాశాలలు రాజకీయ కేంద్రాలుగా తయారయినందుకు ముఖ్యమంత్రి నిశితంగా విమర్శించారు.

మూడు రోజులపాటు శిక్షణ జాబితీ పోటీలలో జరిగిన రాష్ట్ర విద్యాసదస్సు ముగింపు సందర్భంగా శ్రీ వెంగళరావు శనివారాయంత్రం పిల్లలు ప్రసంగం చేస్తూ కొన్ని ప్రయివేటు కళాశాలలు ప్రభుత్వం అదేశాలను లెక్కపెట్టకుండా, ప్రవర్తనా పద్ధతులను ఉద్యోగులనుండి తొలగిస్తూ స్వంత సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకుంటున్నాయని తీవ్రంగా గర్హించారు. సమావేశానికి విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

కొన్ని ప్రైవేటు కళాశాలలు లక్షలకొద్దీ నొక్కుకుంటూ అదుపు చేయడానికి సమగ్ర విద్యాబిల్లు రూపొందించేలోగా ఆర్డినెన్సు జారీ చేయడం అవసరమని శ్రీ వెంగళరావు గట్టిగా సూచించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంకొనసాగిస్తూ, విద్యకు చేటాయిస్తున్న నిధులు సద్వినియోగం కావడంలేదని నిచారంవ్యక్తంచేశారు. ఆ నిధులు సద్వినియోగం జరుగుతున్నాయని ప్రజలలో నమ్మకం కలిగించవలసిన బాధ్యత వున్నదన్నారు.

—:o:—

"రైలు ప్రయాణం అంటే యింత భయం అయితే ఏలా మావయ్యా !"

"ఏమరెవరో గార్డుల, స్టేషనే పని చేస్తున్నారట అల్లుడా ! ఏలా పోతాయో రైళ్లు !"

శిశు సంక్షేమ సంస్థకు ప్రభుత్వ సహాయం : శ్రీ బి. వి. హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ సంస్థవారు నేడు ఇక్కడ 15వ ప్రదేశం దుర్బలుల ఉత్సవం జరిపారు

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు

రాష్ట్ర శిశుసంక్షేమ సంస్థ చేస్తున్న సేవకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రశంసిస్తూ సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహాయం చేయాలనిలేదు, దానికై తాము కృషి చేయగలమని హామీ యిచ్చారు.

మహారాష్ట్ర మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి డా. పి. తిరుమలరావు ప్రసంగించారు నిర్వహణ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. శ్రీమతి లలితా పెల్కోటే వందనసమర్పణ చేశారు.

—:o:—

రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 17: పరిశ్రమలలో ఎక్కువగా వికలాంగులకు ఉద్యోగాలు యివ్వాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు పారిశ్రామికవేత్తలకు యితర సంస్థల అధిపతులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి భవన్‌లో శ్రీ గిరి నేడు 80 మంది సంస్థల అధిపతులకు, 20 మంది వికలాంగులకు బహుమతులు పంచిపెట్టారు.

శాస్త్రీయ పరిజ్ఞానం పెరుగుతున్నకొద్దీ వికలాంగులకు అవసరమైన కొత్త పరికరాలు లభ్యమవుతున్నాయని రాష్ట్రపతి అన్నారు,

బనగానపల్లి బ్యాంకి దోపిడి : మరో ఇద్దరి అరెస్టు

("స్వతంత్ర విలేఖరి")

గుంటూరు, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ లజ్జన్ బాబ్‌ఆదేశాల మేరకు ఉపసంచాలకులు శ్రీ కృష్ణమూర్తి, బనగానపల్లి పిండి కేతో బ్యాంకి నుంచి అపహరించబడిన 11 లక్షల రూపాయల నిలువయిన అప్పిలో ఏడు లక్షల రూపాయల అప్పు పట్టుబడినట్లు తెలిసింది. నిందితులలో మరో ఇద్దరిని నిన్న అరెస్టు చేశారని వీరితో ఇంతవరకు అర్గురు అరెస్టు అయినట్లవుతుంది. మరో ముగ్గురికోసం అన్వేషణ జరుగుతోందని అయిన చెప్పారు.

పోలీసు రిపోర్టు ప్రకారం మార్చి 31 వ తేదీన హైదరాబాద్ లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగు [illegible], ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని అధికారులు చెప్పారు. కోటి రూపాయల నిధిని ప్రారంభించడానికి వీలుగా ప్రజలు ఈ రాపిల్‌ను విజయవంతం చేయవలసిందిగా అయిన విజ్ఞప్తి చేశారు.

గుంటూరులో పోలీసు సిబ్బందికోసం 15 లక్షల రూపాయల ఖర్చుతో ఈ ఏడాది గృహాలను నిర్మించడం జరుగుతున్నదన్నారు. గుంటూరులో అత్యధునికమయిన పోలీసు కంట్రోలు రూమ్‌ను 50 వేల ఖర్చుతో నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. గ్రాఫిక్ ఏర్పాట్లను మెరుగుపరచడానికి ట్రాఫిక్ కంట్రోలు సంస్థలను ఏర్పాటు చేయబడినవారున్నారు. డి. ఐ. జి. శ్రీ ఎం. వి. ఎస్. భాస్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అజ్, ప్రభాకరరావు, బనగానపల్లి బ్యాంకు కేసును పర్యవేక్షిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీ పి. కరగయ్య కూడా పత్రికా గోష్ఠిలో పాల్గొనారు.

హోంసైన్స్ పరిజ్ఞానం : కేంద్రమంత్రి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : ప్రజలలో బలవర్ధకమైన ఆహారం పుష్టిని పెంపొందించడం ద్వారా ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడడానికి పురుషులు, స్త్రీలకూడా "హోంసైన్స్"లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం అవసరమని కేంద్ర పౌర విమానయాన, టూరిజం శాఖ మంత్రి డాక్టరు సర్వోజనీ మహిషి సూచించారు.

గత సాయంత్రం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన హోంసైన్స్ కళాశాల వార్షికోత్సవంలో డాక్టర్ మహిషి ప్రసంగించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. పాయ్ సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రమహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి బహుమతులు పంచిపెట్టారు.

పరిధ పెరుగుదల భృష్టాచార గుహ యజమానులు ఎదుర్కొన్న ఇబ్బందులు పరిష్కార బాధ్యతను గ్రామీణ, పట్టణ అర్థికవేత్తలు చేపట్టాలని కేంద్ర మంత్రి కోరారు. ఈ సమస్య పరిష్కారానికి స్త్రీలు, పురుషుల సమగ్ర దృక్పథం అవలంబించాలని, హోంసైన్స్ పరిజ్ఞానాన్ని వారు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

ప్రస్తుత ఆహార కల్మష పరిస్థితులలో హోంసైన్స్ గ్రాడ్యుయేట్ల పాత్రను గురించి అరా ప్రస్తావిస్తూ, దీనిని అరికట్టడం వారి బాధ్యత అని అన్నారు.

హోంసైన్స్ కళాశాల డీన్ డాక్టర్ శ్రీమతి దుర్గాపేల్కార్ తన స్వాగతోపన్యాసంలో, బాల బాలికలకు హోంసైన్స్ అధ్యయనం నిర్బంధం చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి టి. పి. కమల నివేదిక చదివారు.

శ్రీ ఎం. ఆర్. పాయ్ తమ అధ్యక్షోపన్యాసంలో ప్రజలలో హోంసైన్స్ పరిజ్ఞానాన్ని కలుగజేసేందుకై గ్రామీణ ప్రాంతాల్లో విస్తరణ తరగతులు ప్రారంభించాలని సూచించారు.

విద్యార్థి సంఘం లక్ష్యాలు కుమారి ఆదినాబాటియా విద్యార్థినుల కార్యకలాపాల నివేదిక చదివారు. కార్యదర్శి కుమారి సుప్రియా సర్దానా వందనసమర్పణ చేశారు.

గడియారాలు, ట్రాన్సిస్టర్లు స్వాధీనం

రాజమండ్రి, మార్చి 17 : రాజమండ్రి అదిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ జస్పాల్‌సింగ్, సెంట్రల్ ఎక్సైజు సూపరింటెండెంట్ శ్రీ బి. వి. జగన్నాథరావు సంయుక్తంగా నిన్న కె. వి. ఆర్. స్వామి రోడ్డు ప్రాంతంలో ఒక భవనంపై దాడి జరిపి అక్రమంగా విదేశాలనుండి తేబడిన గడియారాలను, ట్రాన్సిస్టర్ రేడియోగాను స్వాధీనం చేసుకున్నారు.

వీటి మొత్తం విలువ 4174 రూపాయలని తెలుస్తున్నది. అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. (స్టా. పి.)

మరొక దాడిలో ఈ అక్రమాలు 4000 రూపాయల విలువ గల పెరికాటన్ గుడ్డలు వీరలు స్వాధీనం చేసుకున్నారని, యుద్ధరిస్ అరెస్టు సేశారని పి. టి. ఐ. వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

—:o:—

పైసూరు, మార్చి 17 : పైసూరు నగరంలోని కృష్ణరాజసాగర్ వద్ద నిన్న వివోజన్ వర్గంలో పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమయింది.

మైసూరు సంస్థానపు ఆర్థిక మంత్రి శ్రీ బి. వి. జగన్నాథరావు సంయుక్తంగా నిన్న కె. వి. ఆర్. స్వామి రోడ్డు ప్రాంతంలో ఒక భవనంపై దాడి జరిపి అక్రమంగా విదేశాలనుండి తేబడిన గడియారాలను, ట్రాన్సిస్టర్ రేడియోగాను స్వాధీనం చేసుకున్నారు.

వీటి మొత్తం విలువ 4174 రూపాయలని తెలుస్తున్నది. అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. (స్టా. పి.)

మరొక దాడిలో ఈ అక్రమాలు 4000 రూపాయల విలువ గల పెరికాటన్ గుడ్డలు వీరలు స్వాధీనం చేసుకున్నారని, యుద్ధరిస్ అరెస్టు సేశారని పి. టి. ఐ. వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

—:o:—

ఆర్. టి. సి. చే త్వరలోనే టైర్ల ఫ్యాక్టరీ

విజయవాడ, మార్చి 17 : టైర్లు ఉత్పత్తికై ఒక కర్మాగారాన్ని నెలకొల్పటానికి రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ కృషి చేస్తున్నదని, దీనిపై కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపిందని, త్వరలో ఆ కర్మాగారం ఏర్పాటు కాగలదని రాష్ట్ర రవాణాశాఖమంత్రి శ్రీ వె. చోక్కారావు వేదాలు పట్టుపడుతున్నారు. మంగళగిరి సమీపంలో టైర్ల ఫ్యాక్టరీ విషయంలో అన్ని లాంఛనాలు పూర్తి అయినవనీ త్వరలో ఆ కర్మాగారం నిర్మాణం ప్రారంభం కాగలదని కూడా అయిన తెలిపారు.

కృష్ణాజిల్లా లారీవోనర్సు అసోసియేషన్ వారు నేడు స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ చోక్కారావు ప్రసంగించారు. సభకు రాష్ట్రరోడ్డు భవనాల మంత్రి శ్రీ వనమామాలి వెంకట్రావు అధ్యక్షత వహించారు. వేదికపై జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సన్నపనేని కోటేశ్వరరావు, శాసనసభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు, రవాణాశాఖ కమిషనర్ శ్రీ సిద్దపతి, లారీవోనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కేశవరావు ఆశీనులయినారు.

మంత్రులకు శ్రీ పి. కేశవరావు స్వాగతం పలికారు. జిల్లా లారీవోనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కడియాల సాంబశివరావు రవాణా మంత్రికి ఒక వినతిపత్రం సమర్పించారు. టాక్సీ ఆపరేటర్ సంఘంవారు కూడా ఒక వినతిపత్రం సమర్పించారు.

శాసన సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రసంగిస్తూ, రవాణాశాఖాని అనితిని నిశితంగా విమర్శించారు. లారీవోనర్లు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను మంత్రి సానుకూలంగా పరిశీలించాలని శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కోరారు.

రోడ్లు భవనాల మంత్రి శ్రీ వనమామాలి వెంకటరావు ప్రసంగిస్తూ, 1974—75లో జాతీయ రహదారులకు 1973—74 సం. కంటే ఎక్కువగా ఖర్చుపెట్టడం జరుగుతుందని తెలుపుతూ, సంవత్సర చెరక ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి కృషి జరుగుతున్నదని మంత్రి తెలిపారు. మంగళగిరి ప్రాంతంలో కల్తీకుల సంఘం భయం వలనే ఆక్కడి టైర్ల ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం అవుతోందని శ్రీ వెంకటరావు చెప్పదలిచారు.

రవాణా మంత్రి శ్రీ చొక్కారావు ప్రసంగిస్తూ టైర్ల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు బదిలీ అయినట్లు తెలిపారు. టైర్లను లారీ యజమానులు బ్లాకులో కొనటంవేరే ధరలు పెరిగినట్లు ఆయన అన్నారు. విజయవాడ ప్రాంతాలలోని ధనవంతులు హోటళ్ళు, సినిమాహాళ్ళపై పెట్టుబడులు పెట్టటం మానివేసి పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతరాష్ట్ర పరిమితులపై సింగిల్ పాయింట్ టాక్స్ విధింపుపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో తమ చర్చలు జరుపుతున్నట్లు శ్రీ చొక్కారావు చెప్పారు. దేవ్యాప్తంగా లారీలపై ఒక రకంవన్ను విధింపునకై కృషి జరుగుతోందని కూడ ఆయన తెలిపారు.

బియ్యం దొంగరవాణా చేయవలదని రవాణా మంత్రి లారీ వోనర్లకు గట్టిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, మార్చి 17 నేటిమధ్యాహ్నం ఇక్కడి కేదారేశ్వరపేటలో అగ్నిప్రమాదం సంభవించి ఒక మామిడికాయల పాక సహా 8 ఇండ్లు పరశురామప్రతీతి అయినాయి ప్రమాదం వార్త అందగానే అగ్నిమాపక దళాలు అక్కడకువెళ్లి మంటలను అదుపులోకి తెచ్చాయి.

5వ ప్రణాళికలో రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి రు. 130 కోట్లు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : అయిదవ ప్రణాళికాకాలంలో వ్యవసాయాభివృద్ధికిత్సం బంధ కార్యక్రమాలకు మొత్తం 129.86 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నాల్గవ ప్రణాళికలో లాగా రంగానికి సుమారు 62 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెడతారు.

అయిదవ ప్రణాళిక కాలంలో సస్య రక్షణకు, ఉత్తమరకం విత్తనాల సేకరణకు, సమగ్ర పర్యాటలలో సాగుకు, రైతులకు వ్యవసాయంలో శిక్షణకు ప్రాధాన్యత యివ్వటం జరుగుతుందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

అయిదవ ప్రణాళికాఆరంభంలోరాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 75 లక్షల టన్నులు పెరుగుతుందనీ, లాగా పెరుగుదల ప్రణాళిక అంతానికి 95 లక్షల టన్నులకు చేరుతుందని కూడా ఆయన తెలిపారు.

నూనెగింజల ఉత్పత్తి 13 లక్షలటన్నుల నుండి 18 లక్షల టన్నులకు, పత్తి ఉత్పత్తి 2.70 లక్షల బేళ్ళనుండి 4 లక్షల బేళ్ళకు, పసుపుదార చెరకు ఉత్పత్తి 116 లక్షల టన్నుల నుండి 140 లక్షలటన్నులకు పెరుగుతుందని ఆయన వివరించారు.

మేలిరకం విత్తనాల సేకరణకు కేటాయించే రు. 50 లక్షలలోను ఎక్కువభాగం రాష్ట్ర విత్తనాల సంస్థ ఏర్పాటుకు ఖర్చు పెట్టబడుతుందని ఆయన తెలిపారు.

వ్యవసాయరంగంలో పరిశోధనకు కొత్త శాఖను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు కూడ ఆ ప్రతినిధి తెలిపారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, గుంటూరులలో వ్యవసాయ పాలిటెక్నిక్‌లను ప్రారంభించాలనీ, వ్యవసాయ ఆర్థిక పరిశీలక వ్యవసాయ క్షేత్రం నిర్వహణ పరిశీలన కేంద్రాలన్నీ కూడా ప్రారంభించాలని కూడా అలోచనగలదని ఆయన తెలియజేశారు.

ఆంధ్ర ప్రణాళికా కాలంలో వ్యవసాయ పరిశ్రమల సంస్థ అన్ని సేవాసంస్థలలోనూ వ్యవసాయ సేవా కేంద్రాలను పాసింగ్ కేంద్రాలను నెలకొల్పటానికి 1.5 కోట్ల రూపాయలను కేటాయించటమే గాక ఆయన తెల్పారు.

రాష్ట్రంలో ఈ క్రింది ప్రాసెసింగ్ కేంద్రాలను నెలకొల్పాలని ఆలోచిస్తున్నట్లు గూడా ఆయన నెల్లడించారు. 1. కోస్తా ఆంధ్రలో మామిడిపండ్లు, రొయ్యల ప్రాసెసింగ్ కేంద్రం, 2. తెలంగాణాలో జొన్న ఆముదం ప్రాసెసింగ్ కేంద్రాలు 3. రాయలసీమలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రాటీనులు లభించే ఆహార కేంద్రం.

"క్రూడాయిలు ధర తగ్గదు"

విశాఖపట్నం, మార్చి 17 : పెట్రోలు ఎగుమతి దేశాలవారు ఏప్రిల్ 1 నుంచి క్రూడాయిల్ ధరలను తగ్గించరని జపాన్ ఆర్థిక మంత్రి జంపి అమేజుగర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

క్రూడాయిలు ధరలు తగ్గుతాయా లేక పెరుగుతాయా లేక యిప్పటి స్థాయిలోనే వుంటాయా అని విలేకరులు అడుగగా ఒకటి మాత్రం నిశ్చయం ధరలు తగ్గవు" అని ఆయన జవాబిచ్చారు.

1974 డిసెంబరు త్రైమాసిక కాలంలో క్రూడాయిలు ధరలను నిర్ణయించడానికి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ అరు గంటలసేపు చర్చలు జరిపిన అనంతరం శ్రీ అమేజుగర్ పై విధంగా చెప్పారు.

—:o:—

నేపాల్ రాజుకు కొద్దిలో తప్పిన ప్రమాదం

ఖట్మండూ, మార్చి 17 : నిన్న నేపాల్ రాజు బీరేంద్ర ఒక గదిలో అధికారులతో సమావేశం జరుపుతుండగా, అక్కడికి కొద్ది గజాల దూరంలో "పేలుడు సంభవించి, నలుగురు వ్యక్తుల తీవ్రంగా గాయపడ్డారు. రాజు బీరేంద్ర ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

లగ్నేయ నేపాల్‌లో పర్యటన సందర్భంగా బిరాటనగర్ పట్టణంలో రాజు బీరేంద్ర వుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఈ పేలుడుకు కారణం వెంటనే తెలియలేదు. గాయపడిన నలుగురిని ఆసుపత్రిలో చేర్చారు. రాజు బీరేంద్ర లేవు ఖట్మండూ రావలసివుంది.

మణిపూర్‌లో సోషలిస్టు పార్టీ మంత్రి రాజీనామా

ఇంఫాల్, మార్చి 17 : అలీ ముర్జిన్ మంత్రివర్గంలో సహాయ మంత్రిగా వున్న శ్రీ బారోథాకూర్ అర్థిక మంత్రి పదవికి వెంటనే రాజీనామా యివ్వాలని మణిపూర్ సోషలిస్టు పార్టీ సంఘం ఆదేశించింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. అచ్చాసింగ్ ఈ విషయాన్ని నిన్న ఇక్కడ వెల్లడించారు. అయితే సోషలిస్టు పార్టీ యూనైటెడ్ లెఫ్టిస్టేచర్ పార్టీకి తమ మద్దతును కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

బెట్టియాలో కాల్పులు : 5గురి మృతి

పాట్నా, మార్చి 17 : బెట్టియా కలెక్టర్ కార్యాలయం వద్ద నిన్న దవర్జన్యానికి దిగిన గుంపులపై పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపినప్పుడు, మరణించినవారి సంఖ్య ఆయిదుకు పెరిగింది. మొదటసారి కాల్పులలో ఒకరు మరణించారు రెండవసారి కాల్పులలో నాలుగుగురు అసుపత్రిలో మరణించారు. కాల్పులలో మొత్తం 16మంది గాయపడ్డారు. రెండవ దఫా కాల్పులు నిన్న సాయంకాలం జరిగాయి.

రాజధానిలో సింహాల సఫారి పార్కు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : కేంద్ర ప్రభుత్వ యాత్రిక శాఖ సహాయమంత్రిణి శ్రీమతి సరోజినీమహిషి నేడిక్కడ బహదూర్ పురాలో సింహాల సఫారి పార్కుకు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

ఆడవుల శాఖ చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు భారతదేశంలో ఇది అపూర్వ పెట్టనది 30 ఎకరాల పేరలో 16 నుంచి 18 అడుగుల ఎత్తు వరకు ఉండే కంచెలో ఒక పైపున గుట్టలు, ఆవరణ గల స్థలంలో ప్రస్తుతం ఆయిదు సింహాలు తిరుగుతూ ఉంటాయని, వాటి సంఖ్యను 12 దాకా పెంచుతామని చెప్పారు. ఒక రూపాయి చెల్లించిన వారికి ఒక అరగంట సేపు భద్రమయిన మినీబస్సులో ఆ రోపులకు తీసుకునివెళ్లి సింహాలను చూపిస్తారని ఇది చాలా అద్భుతమయిన విషయమని చెప్పారు.

ప్రచార శాఖ డైరెక్టరు శ్రీ పి. నారాయణరావు యాత్రికులను ఆకర్షించడానికి రాష్ట్రమంతటా ఇదొక కొత్త ఆకర్షణ అని చెప్పారు.

కేంద్ర మంత్రిణి శ్రీమతి సరోజినీ మహిషి భారతదేశంలో యాత్రికులకు చక్కని విశేషమయిన ఆకర్షణ అని విదేశీ యాత్రికుల పలువు మాటాడు ప్రదేశాలలో 50 కోట్ల విదేశీమారక ద్రవ్యం లభించిందని ఈ ఏడాదిలో అప్పుడు 67 కోట్ల వచ్చాయని చెప్పారు. మన దేశంలో ఉన్న మంచిన హిమాలయ పర్వతాలు అందమయిన పర్యాటకులు లోక ప్రసిద్ధమైనవనుటకు చారిత్రక స్థలాలు ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టుగానున్నాయని అదనపాలు విదేశీ యాత్రికులను ఏలో ఆకర్షణ కలిగించగలదని వారికి సౌకర్యాలు ఎక్కువ చేసినట్లయితే ఆదాయము వృద్ధి కాగలదని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పాడేరు, అరకులోయలు చాలా సౌందర్యానికి నిలయాలని, విదేశీ యాత్రికులను ఆకర్షించడానికి అవి చాలా బాగుంటాయని అన్నారు. విశాఖపట్నంలో కూడా ఇందిరా జాతీకల్ పార్కు ఏర్పాటవుతోందని ఈ సింహాల విహార స్థలం రాజధానిలో యాత్రికులకు మంచి ఆకర్షణ కలిగించగలదని చెప్పారు. మంత్రి శ్రీ సిగి సూర్యనారాయణ రాజు కూడా ఉత్సవానికి హాజరయినారు.

—:—

హైదరాబాద్, మార్చి 17 : శ్రీ టి. పురుషోత్తమరావు ఆచ్చ వరంగల్ నుంచి సంగారెడ్డి ప్రజాసమితి కార్యకర్త ఎలా తదు సంస్థనుంచి పోలీసు తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ టి. సత్యనారాయణ రెడ్డి ప్రకటిస్తున్నారు. గుజరాత్ శాసన సభ రద్దు ప్రతిపత్తిని విజయంగా అభినందించారు.

ప్రయివేటు వర్తకులచే ధాన్య సేకరణ : ఎం.పి.ల వ్యతిరేకత

న్యూఢిల్లీ, మార్చి 17 : ప్రభుత్వానికి బదులు టోకు వర్తకులు ఆహార ధాన్యాలను సేకరించడానికి అనుమతించాలన్న సూచనలను 9 మంది పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ధాన్య సేకరణకు ప్రభుత్వానికి ఇతర ప్రత్యామ్నాయాలు మార్గాలను అవలంబించడం హానికరం కాగలదని వారన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యాల్‌కపూర్, శ్రీ అబ్బాతిసహా మార్చి 7 గురు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక లేఖ వ్రాస్తూ, సమాజంలో బలహీన వర్గాలకు ఆహార ధాన్యాలు చౌక డిపోల ద్వారా మాత్రమే పంపిణీ జరిగి తీరాలని ఇందుకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు.

ధాన్య సేకరణకు సిద్ధంగా లేని ముఖ్యమంత్రులు పైదొలగాలని, దానిని గురించి ప్రచారం చేయని కాంగ్రెసేతర లేక క్రమశిక్షణ చర్య తీసుకోవాలని, భారత ఆహార సంస్థను పటిష్టం చేయాలని వారు పేర్కొనారు. దేశభక్తి ప్రదర్శించిన రైతులకు విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రులకు, కాంగ్రెస్ నాయకులకు గట్టిగా నచ్చచెబితే, సేకరణ విజయవంతం కాగలదని ఆయన విశ్వసిస్తున్నామని వారు పేర్కొన్నారు

శ్రీయుతులు కె. ఎ. ఉన్నికృష్ణన్, వ్యాలార్‌రవి, హెచ్.డి. మాలీయ, ఎన్ కె. శర్మ, డాక్టర్ శాంక్రప్రసాద్, రంజిత్ ఆలీ, బి. కె. దాస్ చౌదురి కూడా ఈ లేఖపై సంతకాలు చేశారు.

ఆఫ్రికన్లకు సాంకేతిక శిక్షణ : శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

హైదరాబాద్, మార్చి 17 భారత సాంకేతిక నిపుణుల సహకారంతో ఇక్కడ భారతీయులు పరిశ్రమలను స్థాపించడంవంటి భారత పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు

ఇక్కడకు 300 కిలోమీటర్ల దూరంలో గల వేబులు అనేచోట నిర్మాణం కట్టిన పెద్ద మిల్లును మంత్రి సందర్శించారు

ఈ ఫ్యాక్టరీలో మేచే వెంట్లలో ముఖ్యమైన పదవులను కెన్యా దేశీయులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ఆఫ్రికన్లకు సాంకేతిక శిక్షణ గరపడానికి భారతీయులు కృషి చేయాలని ఆయన కోరారు.

అపహరించబడిన బాలిక ఆచూకీ

పెద్దూర్, మార్చి 17 : పెద్దూరుపట్టణం నుంచి అపహరించబడినట్లు చెప్పబడుతున్న సుధన అనే బాలికను అల్లోగం ఆలూరా లోని మిన్నాల్ గ్రామంలో పోలీసులు విడిపించినట్లు తెలిసింది.

పోలీసులు ఆ బాలికను రక్షించి, అనుమతో వున్న ఇద్దరు యువకులను నిర్బంధంలోకి తీసుకొన్నారు. ఆ బాలిక ఆ యువకులు ఒక చోటనే నివసించేవారని తెలిసింది.

కార్మికోద్యమంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకోరాదు : రాష్ట్ర గవర్నర్ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : రాజకీయ నాయకులు తమ రాజకీయాలు ఏవైనప్పటికీ దేశంలోని కార్మికోద్యమానికి దూరంగా వుండాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ బండూభాయ్ షేఖ్ విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడ లా కాలేజీలో 'సమ్మెలపై మార్గదర్శకం' అనే అంశంపై ఏర్పాటు చేయబడిన గోష్ఠికి తమ ప్రారంభోపన్యాసం చేస్తూ కార్మిక వివాదాలు పరిష్కార్తవ్యం ద్వారా గాక, సంప్రదింపుల పద్ధతుల్లో పరిష్కారం కావాలని సుప్రీంకోర్టు తీర్పులు, సమగ్ర పరిశ్రమల సంప్రతింపులద్వారా సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని అన్నారు.

గజేంద్రగడ్కర్ సంఘం సిఫారసు చేసిన విధంగా పారిశ్రామిక సంబంధాల సంఘాన్ని త్వరగా ఏర్పాటుచేయాలని గవర్నర్ సూచించారు.

కార్మికులు సమ్మెలను విరమించాలని, పనిచేసేటట్లు ఆదేశాలు ప్రకటించడాని శ్రీ షేఖ్ విజ్ఞప్తిచేశారు. కార్మికులు తమ సంస్థలలో సమాన భాగస్వాములుగా యజమానులు పరిగణించాలన్నారు.

ఈ గోష్ఠికి అధ్యక్షత వహించిన రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ్ యూనియన్ వ్యవహారాలలో రాజకీయపార్టీలు జోక్యం చేసుకోరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ సమస్యలకు తోడుగా ఉత్పత్తులు పెరగడం లేదని ఆయన విచారం వ్యక్తపరచారు. ఉత్పత్తి తగ్గడంవల్ల నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మరింతగా పెరుగుతుందని మంత్రి హెచ్చరించారు.

రాజకీయ నాయకులు ట్రేడ

గోధుమ టోకు వ్యాపారంలో విధానం సవరణ: ముఖ్యమంత్రుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 17 : గోధుమ టోకు వాణిజ్యం ప్రభుత్వము నిర్వహించడంలో గల ప్రస్తుత విధానాన్ని సవరించాలని చాలమంది ముఖ్యమంత్రులు నిన్నటి సమావేశములో కోరారు.

ముఖ్యమంత్రుల సమావేశానికి వ్యవసాయ మంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్‌ఆలీఅహ్మద్ అధ్యక్షత వహించారు. గోధుమ నిలువలు లభ్యమయ్యే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఏలుబడిలో ముఖ్యమంత్రులు అవలంబించ యోగ్యమయిన వైఖరిని సూచించారని శ్రీ ఫఖ్రుద్దీన్ చెప్పారు. వచ్చే పంట కాలంలో గోధుమ సేకరణకు యోధాంటి లక్ష్యాలను సుముఖించలేదు. రసాయనిక ఎరువుల కొరత, వర్షాలు సరిగా లేనందున గోధుమలు పంట పరిస్థితి ఆనిశ్చితంగా ఉన్నదని శ్రీ అహమ్మద్ పత్రికా విలేకరులతో అన్నారు.

ఏ ధరకు సేకరించవచ్చో మూడు నాలుగు వారాలు తరువాతగాని ఒక నిర్ణయానికి రావడానికి వీలుండదని వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

పంట కోతలు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రులను విడివిడిగా సంప్రదించి కేంద్రం వివిధ రాష్ట్రాలతో సేకరణ లక్ష్యాలు నిర్ణయిస్తుందని శ్రీ అహ్మద్ తెలిపారు.

గోధుమ మద్దతు ధరలు పెంచాలని పలువురు ముఖ్యమంత్రులు సూచించారు.

———:o:———

సౌత్ ఇండియన్ అసోసియేషన్ భవనం నిర్మూలన

విజయవాడ, మార్చి 17 : విజయవాడ పట్టణంలో బందరు రోడ్డుపై రాధావయ్య పార్కు సమీపంలో గల సౌత్ ఇండియన్ అసోసియేషన్ భవనమును నేటి సాయంత్రం అయిదు గంటల ప్రాంతం నుండి అధికారులు పోలీసు బందోబస్తుతో పడగొట్టడం ప్రారంభించారు.

సంఘ భవనం అవరణ కాలువ గట్టు స్థలం ఆవిరికి యిచ్చిన కౌలు పరిమితి 1966 సంవత్సరంలో పూర్తయినట్లు తదుపరి కౌలు పరిమితి కొద్దికాలం పాటు పొడిగిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ ఆక్రమణ ఆక్షేపణకరమని అధికారులు 1971లో ఖాళీచేయవలసిందిగా తాఖీదు జారీ చేశారట. దానిపై సంస్థవారు స్టే ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ప్రభుత్వం వారు ఆ స్టే ఉత్తర్వులు ఫిబ్రవరిలో "కుట్టు" అయినాయిట. అందువలన స్థలం స్వాధీనపరచుకోవడానికి భవన నిర్మూలన కార్యక్రమాన్ని నిన్న సాయంత్రము ప్రారంభించారు. ఆవరణకు గల ప్రహరీ గోడ చాలవరకు, భవనమునకు గల పిట్ట గోడలు వగైరా కొంతవరకు నిన్న కూలత్రోశారు. భవనాన్ని కూలద్రోసే కార్యక్రమం రేపు కూడా సాగుతుందని తెలుస్తున్నది. సంస్థ వారు తమ సామానులు భవనము వెలుపలకు చేర్చినట్లు తెలుస్తున్నది.

డి. ఎస్. పి., సబ్ కలెక్టరు మొదలైన అధికారుల సమక్షములో నిన్న ఈ కార్యక్రమము కొనసాగింది తెలుస్తున్నది. భవనం అవరణ వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

కాంగ్రెసులో చేరే ప్రతిపక్ష ఎం.ఎల్.ఎ.లు: శ్రీ సి. వి. కె. విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : 50 మంది ప్రతిపక్ష శాసన సభ్యులు కాంగ్రెసులో చేరనున్నారని ముఖ్యమంత్రి శ్రీ బెంగళరావు చెప్పుకోవడం ఆయన గర్వించదగిన విషయం చేయికాదని శాసనసభ ఇండిపెండెంట్‌సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నిన్నటిరోజు వ్యాఖ్యానించారు. పార్టీలో మార్పిడిని నిషేధించడానికి పూనుకుని ఆ మేరకు ఒక శాసనాన్ని కూడా సిద్ధంచేసిన కాంగ్రెసు పార్టీయే యీ విధంగా మార్పిడులను సహించడం ప్రజాస్వామ్యంలో తగనిపని అని ఆయన చెప్పారు. శాసనసభలో వచ్చేబలం పార్టీ ప్రతిష్ఠగా ముఖ్యమంత్రి భ్రమపడుతున్నారు. కాంగ్రెసును తిరస్కరించి తమను ఎన్నుకున్న ప్రజలను తిరస్కరించి ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసులో చేరడం దురదృష్టకరం అని శ్రీ రావు విచారం వెలిబుచ్చారు. ఈ ప్రతిపక్షాలు కాంగ్రెసులో చేరలేస్తే, తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా చేసి కాంగ్రెసు శాసన సభ్యులుగా ఎన్నిక కావడం ప్రజాస్వామ్య విధానం అని ఆయన చెప్పారు.

ఏలవరంలో 66 ఇళ్లు దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : గుంటూరు జిల్లా ఏలవరం గ్రామంలో గల సోమవారం నాడు అగ్నిప్రమాదం సంభవించి 66 ఇళ్లు పరలరామస్థితిఅయ్యాయి. సుమారు లక్షన్నర రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా.

చిత్తూరుజిల్లా బంగారుపల్లిలో గతసోమవారంనాడు అగ్నిప్రమాదం సంభవించి 45 ఇళ్లు దగ్ధమైనాయి. సుమారు రు. 120 వేలు నష్టం సంభవించిందని అంచనా.

రేటూరులో అగ్నిప్రమాదం

రేటూరులో మొన్న పెద్ద అగ్నిప్రమాదం సంభవించి 106 కుటుంబాలవారు నిర్వాసులయ్యారనీ, వీరిలో చాలామంది పారిజనులనీ, సుమారు ఒక లక్ష రూపాయల ఆస్తి నాశనమైందనీ పేర్కొన్నారు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. సుబ్బారావు నిన్న గుంటూరులో తెల్పారు.

పేర్నూరులో బి. డి. ఒ. శ్రీ డి. వీరయ్య, బాపట్లతహశీల్దార్ శ్రీ కె. సూర్యనారాయణ హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్ళి బాధితులకు సహాయం అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి రు. 100 లు చొప్పున పంచిపెట్టారు. శాసన సభ్యుడు శ్రీ డి. రంగారావు బాధితులకు భోజనవసతి కల్పించారు.

బచవత్ సంఘం తీర్పుపై వివరణలు: కేంద్రాన్ని కోరాలని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : కృష్ణానదీ జలాల వివాదములో బచవత్ సంఘం ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర మంత్రివర్గము ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన నిన్న సమావేశమై కొన్ని వివరణలను కేంద్రాన్ని అడగాలని తీర్మానించింది.

వివాదం ప్రారంభం అయ్యేటాటికి వాడకంలో ఉన్న ప్రాజెక్టులకు రక్షణ లంటే ఏ విధంగా ఆ రక్షణ ఇస్తారో వివరించవలసి ఉంటుంది. పాత ప్రాజెక్టులకు, కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు యీ నీటి వాడుకలో శాశ్వత రక్షణ లేదా ఏ విధంగా చూసిస్తారు ? తుంగభద్ర డామ్‌నుండి కిర్నూలు, ఒకరు చెప్పారు. కడప కాలువకు అవసరమైన నీరు ఇవ్వవలసి ఉంటుంది. రాబోయే బండ ప్రాజెక్టు విషయంలో ఎలాగే యీ నీటి వాడకానికి నిబంధనలు ఏర్పాటుచేయాలి. నెల్లూరుకు యిచ్చిన వాటాలో అయిదు టీఎంసీల కోటి ఘనపుటడుగుల నీరు ఎక్కువ యిచ్చినట్లు కనిపిస్తోంది గనుక దాని వివరణ రెండోది. శనివారం 25 లోపల రాష్ట్రప్రభుత్వము వివరణలు అడుగవలసి ఉన్నది. కృష్ణా డెల్టాకు అందే నీరు ఏ విధంగాను దెబ్బతినరాదనేటువంటి భావనతో రాష్ట్ర ప్రభుత్వము వున్నదని ప్రభుత్వ ప్రతినిధి కిడ్నా కాలువకు అవసరమైన నీరు ఇవ్వవలసి ఉంటుంది. రాబోయే బండ ప్రాజెక్టు విషయంలో ఎలాగే యీ నీటి వాడకానికి నిబంధనలు ఏర్పాటుచేయాలి. నెల్లూరుకు యిచ్చిన వాటాలో అయిదు టీఎంసీల కోటి ఘనపుటడుగుల నీరు ఎక్కువ యిచ్చినట్లు కనిపిస్తోంది గనుక దాని వివరణ రెండోది. శనివారం 25 లోపల రాష్ట్రప్రభుత్వము వివరణలు అడుగవలసి ఉన్నది. కృష్ణా డెల్టాకు అందే నీరు ఏ విధంగాను దెబ్బతినరాదనేటువంటి భావనతో రాష్ట్ర ప్రభుత్వము వున్నదని ప్రభుత్వ ప్రతినిధి శ్రీ జి. ఎస్. కృష్ణ, శ్రీ ఎస్. బి. రామారావు వాదించారు. (స్వ వి.)

———:o:———

రైల్వే గార్డుల ఆందోళన విరమణ: మంత్రితో మండలి నాయకుల చర్చల ఫలితం

న్యూఢిల్లీ, మార్చి 17 : మార్చి 10వ తేదీ నుంచి నిబంధనల మేరకు పనిచేస్తూ ఆందోళన చేయనున్నట్లు భారత గార్డుల మండలికి చెందిన రైల్వే గార్డులు తమ ఆందోళనను నిన్న విరమించుకున్నారు.

మండలి నాయకులు నిన్న యిక్కడ రైల్వే ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషీతో చర్చలుజరిపిన అనంతరం ఆందోళన విరమణకు నిర్ణయం జరిగింది.

గార్డుల సాధికబాధలను గూర్చి మండలి చేసిన విజ్ఞాపనలన్నిటినీ పరిశీలించడానికి ఆంగీకరించినట్లు రైల్వే శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆందోళనలో పాల్గొనినందుకు ఎవరిపైనా చర్య తీసుకోవడం జరుగదని కూడా హామీ యిచ్చారు.

వెంటనే ఆందోళన విరమించవలసిందని ఢిల్లీ సభ్యులకు అధ్యక్షుడు శ్రీ ఆర్. పి. యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీ నాగేశ్వర్‌ప్రసాద్ ద్వివేది, ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఉపాధ్యాయ విజ్ఞప్తి చేశారు.

———:o:———

పోర్చుగల్ సైనిక దళం అరుగుబాటు

లిస్బన్, మార్చి 17 : లిస్బన్‌కు ఉత్తరంగా కాస్టాస్‌డి రెయిన్వా వద్ద గల పోర్చుగల్ అయిదవ లక్ష్యిక దళం నిన్న అధికారులపై తిరుగుబాటుచేసి, లిస్బన్‌పైకి రావడానికి విఫలయత్నం చేసినట్లు విశ్వసనీయులొకరు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బంది సమ్మె నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 17 : కేంద్రప్రభుత్వోద్యోగుల కోర్కెలను ఆమోదించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా నిన్నటి ప్రతిపాదికపై సామూహిక చర్య తీసుకోవాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వోద్యోగుల సంస్థల జాతీయసమన్వయ సమితి నిర్ణయించింది.

ఈ చర్య నిరవధిక సమ్మెరూపంలో వుంటుంది.

మొన్న ఇక్కడ సమావేశమైన సమాఖ్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థలకు చెందిన 140 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

తమ కోర్కెలకు మద్దతుగా ఏప్రిల్ 9న నామమాత్రపు సమ్మెజరపాలని తమరు సభ నిర్ణయించింది.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనం, బోనస్, ఉద్యోగులను హింసించే చర్యల విరమణకు 'రేట్‌యూనియన్ పార్కుల మంజూరు మున్నగునవి వీరి కోర్కెలు.

కోరికలు పరిష్కారం కాకపోతే రైల్వే పనివారి సమ్మె

అమృతసర్, మార్చి 17 : వేతనాలు పెంపుదల, బోనసు చెల్లింపు, సర్వీసు పరిస్థితిమెరుగుదలకావాల్సిన రైల్వేవారికోర్కెలు ఏప్రిల్ పదవ తేదీనాటికి పరిష్కరించకపోతే 20 వేల మంది రైల్వేపనివారు సమ్మెకు దిగక తప్పదని అఖిలభారత రైల్వేపనివారి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బాజ్జిఫిర్యాండెజు అన్నారు.

రైల్వేపనివారితో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నామని రైల్వేమంత్రి పార్లమెంటులో చెప్పిఉన్నారుగాని యింతవరకు చెప్పదగిన చర్య తీసుకోలేదని ఆరోపణ అన్నారు.

మనపలూరులో కళా ఉత్సవాలు

ఉండేపల్లిగూడెం, మార్చి 17 : పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా మనపలూరు గ్రామంలో శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారి కల్యాణోత్సవాలు ఈ నెల 19 నుండి 24 తేదీ వరకు జరుగుతాయని సంకల్పరంధరాధర్మకర్త శ్రీ డి. బాపిరాజు తెలియ జేస్తున్నారు.

హత్యానేరానికి యావజ్జీవ కారాగారం

రాజమండ్రి, మార్చి 17 : గెడ్డాడ సూర్యనారాయణ, పిరి వెంకట్రావు, అప్పారావు, పిల్లి సాంబశివరావు, బందరు శ్యామసుందరసింహులపాలెం నక్కెళ్ల తాతారావును హత్య చేసిన నేరానికి యావజ్జీవ కారాగారం విధిస్తూ ఫస్టు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ గోనేని రాధాకృష్ణరావు తీర్పు చెప్పారు. కె. సూర్యనారాయణ, సత్యం కృష్ణలను విడుదల చేశారు.

1972 మార్చి 8వ తేదీన రాత్రిపూట ఇర్లా పరిజాను సావిత్రి ఇంట అనమారి సావిత్రి (మరణించింది) సహా ముద్దాయిలు నిర్బంధించారు. నక్కెళ్ల వెంకటేశ్వర్లు, రవణ, మరి ముగ్గురు అక్కడకు వరబాబును గురించి ఆడగడానికి వెళ్లారు. ముద్దాయిలు వారిపై పోడా బుడ్డు విసిరారులు. సత్యనారాయణ తుపాకితో కాల్చగా తాతారావుకు తీవ్ర గాయాలు అయినాయి. గాయపడిన తాతారావును వెంకటేశ్వర్లు, రవణ, మరి ముద్దాయిలు కిర్లాలో తీసుకువెడుతుండగా నుద్దాయిలు బల్లాలతోను, కర్రలతోను వారి వెంట పడ్డారు. వెంకటేశ్వర్లు, రవణ, మరి ముద్దాయిలు పరారీ అయినారు. ముద్దాయిలు తాతారావును పడిచారు. అతడు మరణించాడు. ఇది ప్రాసిక్యూషన్ కథనం. అడిషనల్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. వి. గురు రాజారావు, శ్రీ ఇ. వి. శ్రీ రామారావు, తోడ్పాటులో ప్రాసిక్యూషను నిర్వహించారు.

ముద్దాయిల తరపున శ్రీ జి. ఎస్. కృష్ణ, శ్రీ ఎస్. బి. రామారావు వాదించారు. (స్వ వి.)

———:o:———

బీహార్ విద్యామంత్రి ఇంటిపై "ఘెరావో"

పాట్నా, మార్చి 17 : నిన్న ఇక్కడ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ విద్యాకర్ కవి ఇంటిని ఘెరావో చేయడానికి ప్రయత్నించిన విద్యార్థి ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు.

ప్రదర్శకులు దస్తావేజులకి పాల్పడిన రాళ్లు రువ్వారనీ, కట్టుతిట్టుగా ఒక పోలీస్ ఇన్‌స్పెక్టరు, కనీసం ఆరుగురు కానిస్టేబుల్స్ గాయపడ్డారనీ పోలీసులు తెలిపారు.

ధరల పెరుగుదలకు, అవినీతి, నిరుద్యోగం పెచ్చరిల్లడానికి నిరసనగా కొన్ని వామపక్షాలకు చెందిన యువజన విభాగాలు ఈ ఘెరావోను ప్రదర్శనను నిర్వహించాయి.

ప్రదర్శకుల ప్రతినిధులను ఇదివరలో విద్యామంత్రి శ్రీ కవిని కలవనుకోగా, వారు ఆయనను బయటకు ఈడ్చుకు వెళ్లడానికి ప్రయత్నించారనీ, కాని ఆయన ఏలాగో తప్పించుకుని తమ గదిలోకి వెళ్లగలిగారనీ మంత్రి సహాయకుడు సిబ్బంది తెల్పారు.

ఈ దశలో పోలీసులు జోక్యం చేసుకుని రెండు బారుల బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. లాఠీలతో నాన్నిరతిమీదేశారు.

ఇదిలా గుండెబద్దతో బాధపడిన విద్యామంత్రి శ్రీ కవి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు.

———:o:———

భారత్‌లో రసాయనిక ఎరువుల కొరత: బోర్లాగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 17 : పెరుగుతున్న మన దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రజ్వలించిన డా: బోర్లాగ్ చెప్పారు.

1972 లో 95 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ చేసుకోగలిగిన భారతదేశానికి ప్రస్తుతం నిల్వలులేవనీ, గత రెండు సంవత్సరాలలో సంభవించిన తీవ్రమైన అనావృష్టియే ఇందుకు కారణమనీ ఆయన అన్నారు. అయితే ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందువల్ల ఆహార ధాన్యాలు బాగా పండవచ్చునన్న ఆశాభావాన్ని డా: బోర్లాగ్ వ్యక్తం చేశారు. వచ్చేరెండేళ్ళ వరకూ బాగా పడితే భారతదేశంలో ప్రస్తుత చిక్కులను అధిగమించి క్రమేణీ ఆహార ధాన్యాలను నిల్వచేయ గలుగుతుందన్నారు.

అయితే రసాయనిక ఎరువుల తగినంతగా లభ్యంకాకపోవడం లక్షిస్తున్న ఫలితాల సాధనకు పెద్ద సమస్యగా ఉన్నదని కూడా చెప్పారు.

గుజరాత్‌లో ఇంకా అల్లర్లు

అహమ్మదాబాద్, మార్చి 17 : విజయోత్సవంతో విద్యార్థులు బస్సులను, ట్రక్కులను బలవంతంగా అక్రమించి నగరంలో తిరిగారు. చెదురు మదురుగా రాళ్లు రువ్విన సంఘటనలు దహనకాండ వృత్తాంతం తెలియవచ్చింది.

రోడ్డు వెంట వెడుతున్న పోలీసువ్యానుపై ద్రావకం బల్బులు, రాళ్లు విసిరారు. షహ ఆలం చెలువల ప్రాంతంలో ఆర్ట్స్ కాలేజి వద్ద ఫర్నిచరుకు నిప్పు పెట్టారు. ఆల్లరిమూకలను చెదరగొట్టడానికి పోలీసులు రెండు బాష్పవాయువు గుండ్లను పేల్చారు. ఒక రోడ్డు రవాణా సంస్థ బస్సును, 10 ప్రయివేట్ బస్సులను ప్రదర్శకులు బలవంతంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

మునిసిపల్ రవాణా సర్వీసువారు విద్యార్థులు బస్సులను బలవంతంగా తరలించిన తరువాత తమ బస్సులను ఉపసంహరించారు. నిన్న చాల దుకాణాలు తెరిచారు. కొద్ది దుకాణాలు మాత్రం మూసి ఉన్నాయి. బలవంతంగా తరలించిన బస్సులపై విద్యార్థులు విలాసంగా తిరిగారు. డబ్బు లేకుండా పెట్రోలు పోయమని వర్తకులను వారు కోరడం వల్ల పెట్రోలు వ్యాపారులు తమ దుకాణాలను మధ్యాహ్నం నుండి మూసివేశారు.

సాయంత్రం నుండి పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కార్యక్రమానికి ఉపక్రమించారు. బలవంతంగా తరలించిన శకటాలను ఖాళీ చేయించారు.

మూడు ఆంగ్ల దినపత్రికలు సహా ఎనిమిది వార్తాపత్రికలు నిన్న సెలవు యిచ్చాయి. సెలవు ఇవ్వవలసినదిగా గుంపులు ప్రదర్శనలు చేశారు. ఒక పత్రికా కార్యాలయం భవనముపై ఉద్రిక్తులయిన గుంపు రాళ్లు రువ్వింది.

బొటాడ్‌లో కర్ఫ్యూ

భావనగర్, మార్చి 17 : భావనగర్‌జిల్లా బొటాడ్ పట్టణంలో నిన్న మధ్యాహ్నం 12 గంటలనుంచి 18 గంటలు కర్ఫ్యూ విధించారు. మొన్న రాత్రి నుంచి ఉద్రిక్త కాండసాగుతున్నందున శాంతిర్వ్యూ విధించారు.

'పోలీసుస్టేషనును చుట్టుముట్టి రాళ్లు రువ్విన గుంపుపై లాఠీచార్జీ చేశారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. సిద్ధా చెప్పారు. పెక్కు బాష్పవాయు గుండ్లను ప్రయోగించారు కూడా.

———:o:———

రాష్ట్రాభాదీ, గామీణపరిశమల మండలి కొత్త అధ్యక్షుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి అధ్యక్షుడుగా మహబూబ్‌నగర్‌జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న లుక్కడ ప్రకటించారు.

నిరక్షరాస్య నిర్మూలనకు సేవాసంస్థల దీక్ష: ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 17 : దేశంలో నిరక్షరాస్యతను తుడిచిపెట్టే బృహత్తర కార్యక్రమాన్ని చేబూనవలసిందిగా స్వచ్ఛంధ సేవ సంస్థలకు ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ విజ్ఞప్తి చేశారు. అది వారి నైతిక బాధ్యతని, మానవాళి ప్రగతికి అవసరమని ఆయన వివరించారు.

1972 సంవత్సరానికి సంబంధించిన నెహ్రూఅక్షరాస్యత అవార్డులను అందచేస్తూ పై కృషికి అంకితమైన సంస్థలు గొప్ప పురోగతికి తగినవని, ప్రోత్సాహించదగినవని పేర్కొన్నారు.

భారతదేశంలో 3860 లక్షల మంది నిరక్షరాస్యులుగలరని అన్నారు. వయోజన విద్య నిర్వహించేవారికి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా కష్టంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ బాలల ప్రథమ చిత్రలేఖనం పోటీలు

రేపల్లె, మార్చి 17: ఇక్కడ శ్రీ దామోదరం సంజీవయ్య స్మారక పబ్లిక్ లైబ్రరీ ఆధ్వర్యాన ఈ 24 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రప్రదేశ్ బాలల ప్రథమచిత్రలేఖనం పోటీలు జరుగుతాయి.

16 సంవత్సరాలలోపు వయస్సు గల బాలబాలికలు ఈ పోటీలో పాల్గొనవచ్చునని ప్రవేశ రుసుము ఏమీ చెల్లించనవసరం లేదనీ నిర్వాహకులు తెల్పారు.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

57 వ సర్గ

అష్టాత్యన మహాపథ:
పక్షవానివ పర్వత :
భుజంగ యక్ష గంధర్వ
ప్రబుద్ధ కమలోత్పలమ్ 1
సమంద్రకుముదం రమ్యం
సార్కచంద్రమండలం శుభం
తిష్య శ్రవణ కాదంబ
మంబుశైవల శాద్వలం
పునర్వసు మహాసమం
రోహిణంగ మహాగ్రహం
బహుపక్ష మహోద్గీతం
స్వాతిహంస నిషేవితమ్ 3
వాత సంఘాతజా తోర్మి
చంద్రాంశుకిరణాంబుపతి
హనుమా న పరిశ్రాంత:
పుప్లువే గగనార్ణవమ్ 4

(సముద్ర స్వరూపాన్ని రూపిస్తూ ఆకాశాన్ని వర్ణిస్తూన్నవనిగా వర్ణన)

ఆకాశము అనే సముద్రాన్ని ఏమోదేగం హనుమంతుడు నిరాటంకంగా విక్రమించాడాట. ఆ సమయములో రెక్కలున్న పర్వతంలాగున్నాడు.

ఆకాశమనే సముద్రములో నాగయక్ష, గంధర్వజాతులను పికసించిన పద్మాలూ, కలువలున్నూ, చంద్రమామ అందమైన తెల్లకిలువ సూర్యుడు వింపైన పిటికడి పుష్యమి శ్రవణము అనే నక్షత్రాలు రెండూ కలిపుంటలు, పుబ్బ కేవ ఎ, పచ్చిక పునర్వసు అనే నక్షత్రపు పెద్ద చేప అలాగ రకుడు పెద్దమొసలి బారావతం మహోద్గీతం. స్వాతి నక్షత్రం రాజహంస గలికిపుట్టిన తరంగాల లాగా వ్యాపించిన నెన్నెల వల్లని నీరు అలాటి ఆకాశ సముద్రాన్ని అలలిగా దాటాడు.

(వాత సంఘాతజోర్మి, అనేపాటానికి వాయువులే అలలుగాగల్గిన అని అర్థం.)

(వ శేషం)

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదివాము సం. పాల్గుణ. బ. దశమి

1974 వ సం. మార్చి 16 సోమవారం సోమ; బ. దశమి: సా. 7.14, ఉత్తరాషాఢ: 24.00, వర్జ్యం: ప. 1.11 మొదలు 3.00 వరకు.

1974 వ సం. మార్చి 19 మంగళవారం. మంగ: బ. ఏకాదశి: రా. 9.41, ఉత్తరాషాఢ: ఉ. 7.14, వర్జ్యం: ప.11.42 మొదలు 1.29 వరకు.

మాడూరి సమస్య

మరి ఎంతకాలం ఏమస్య

(10 రూ లు బహుమతిపొందినలేఖ)

మా వూరి జనాభా రెండువేలు. ప్రతి పనికీ ఆరు మైళ్ల దూరంలో ఉన్న ఏలూరు వెళ్లాలి. కాని రోడ్డు బస్సు సౌకర్యాలు లేవు.

రోగులను వెంకటేశ్వర్లు, గిటయిన్ డేవిడు, వీరమ్మమంటు పోస్టు, ఏలూరు తాలూకా, ప.గో.జి.

టెలిఫోను కొరత

మా వూరికి పబ్లిక్ టెలీఫోను ఉంది కా పెలిఫోను సౌకర్యం లేదు.

సయ్యద్ దాదాసా, రమిపాడు పోస్టు, గిద్దలూరు తాలూకా, ఒంగోలు జిల్లా.

డాక్టరు కబుర్లు

శ్వాస మండలంలో ఏర్పడే రోగాలు—2.

గత వారంలో శ్వాసమండలం యొక్క నిర్మాణం, శ్వాసమండలంలో రోగాలు ఏర్పడ వస్తుంటే తరచూ ఏర్పడే లక్షణాలనుగురించి తెలుసుకొన్నాము.

ప్రకృతి సిద్ధంగా పూపిరితిత్తులలో నీరైనా రోగం ఏర్పడినప్పుడు, ఆక్సిజన్ శరీరానికి అవసరం గనుక, పూపిరితిత్తులు ఎక్కువగా పనిచేయటం జరుగుతుంది. దీనిని "హైపర్‌నియా" అంటారు.

ఇలా చాలా రోజులుగా ఆక్సిజన్ తగినంత పరిమాణంలో శరీరానికి సరఫరా కానప్పుడు వేళ్ళచివరి భాగములు, గోళ్లు గుండ్రంగా పుట్టినట్లవుతాయి. దీనిని "క్లబ్బింగ్" అంటారు.

ఈ క్లబ్బింగ్ ఎక్కువగా, పూపిరితిత్తులలో, కేన్సర్ వచ్చినప్పుడు, సిర్రోసిస్ వచ్చినప్పుడు, పుపిరితిత్తులలో ఎక్కువసార్లు

వ్యాపారము

స్త్రీ / పురుషులు ధాదాపు లాంబై మూడు మందికి పైగా చక్కని అవకాశం గలదు. వీరు తమ ప్రాంతమునందే జీతము కమిషన్ విధానముపై పూరి కాలము నిరాటంకం పద్ధతిపై ఏజెంటు— మరియు— గుమాస్తా గా పని చేయవచ్చును. అందుకై నిర్ణీత దరఖాస్తు ఫారమునకుగాను తగినంత స్టాంపు అంటించిన స్వంత లక్షణము గల కవరు పంపండి. అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగం తప్పకుండా యివ్వబడును. బాక్సు నెం. 569, C/o, ఆంధ్రపత్రిక, మద్రాసు—1.

MINERVA TOOTH POWDER
J.U. GUPTA & CO. TADEPALLI (A.P.)

EDUCATIONAL

ప్రాక్టికల్ తరగతులు May 1974 లో మరియు Integrated Medicines, Laboratory Technician, సిద్ధ—మూలికల ప్రదర్శనములు జరుగును. Prospectus ఉచితము.
Allopathic Centre, Madras-21.

Get Homoeopathic & Biochemic Diplomas. Examination by post Prospectus free. OLD INDIAN MEDICAL COLLEGE, BARNALA(Pb.)

నర్సీపట్నం గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు Roc No. 233/74c. Dt. 12—3—74.

1974—75 సం.రం.నకు నర్సీపట్నం పంచాయితీ యీ క్రింద సూచించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు నర్సీపట్నం పంచాయితీ కార్యాలయమునందు తే: 2F—3—74న సాయంత్రము గం.4—00 వరకు తీసుకొనబడును. పనులు టెండర్లు ఆదే దినము సాయంత్రము గం4—30 లకు తెరువబడును. ఇతర విషయములు పరతులు వగైరాలు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	కట్టవలసిన ధరావత్తు
1.	ఇండియన్ అయిల్ కంపెనీవారియొక్క యాన్ టీమ్యాట్రోల్స్ స్పైడిల్ ఆయిల్.	రూ. 50—00
2.	పంచాయితీ పబ్లుకు దాదా పన్నులు వస్తాయి వసూలు చేయుట.	రూ. 50—00
3.	పంచాయితీ కన్సర్వెన్సీ పబ్లుకు పరిశుద్ధ పర్చుట చేయుట.	రూ. 50—00
4.	ఆఫీసు ఉపయోగము నిమిత్తము ఫ్లేషనరీ సామానుల సప్లయి చేయుట.	రూ. 50—00
5.	గ్రామపంచాయితీ పార్కు, మరియు సత్రములోను మంచినీటి కోళాయిలు వేయించుటకు కావలసిన పైపులు వగైరాలు సప్లయి చేయుట.	రూ. 25—00

(సం.) జి. సన్నిబాబు,
కార్యనిర్వహణ కారికారి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

యీ క్రింద తెలిపి [illegible] కు పి డబ్ల్యు డి రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి మరియు ప్రభ్యా సంస్థల నుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడు బడుచున్నవి—

పని పేరు	సుమారు విలువ	ధరావతు (పని విలువ పందు 2%	టెండరు ఫారము ఖరీదు	పూర్తిచేయు వలసిన కాలం
రామగుండం, గోదావరి ఖని వద్ద యీ క్రింది నిర్మాణ పనులు:—				
1. మేనేజరు బంగళాలు.	2 నెం.	రు.	రు.	రు.
"బి" క్లాస్ క్వార్టర్లు	30 నెం.	522000	10440	15
2. ఏ క్లాసు క్వార్టర్లు	6 నెం.			
"బి" క్లాస్ క్వార్టర్లు	20 నెం.	480000	9600	10

పని అప్పగించిన తేదినుండి 12 నెలలు

1. టెండరు ఫారములు 15—4—1974 తేది సా. 4 గంటల వరకు విక్రయించబడును
2. టెండర్లు 16—4—1974 సా. 5 గంటల వరకు స్వీకరించబడును.
3. టెండర్లు 20—4—1974 మధ్యాహ్నం 12 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారములు, షెడ్యూల్సు ఆఫ్ క్వాంటిటీస్, స్పెసిఫికేషన్లను అకౌంట్స్ ఆఫీసర్ (iii), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు వారి ఆఫీసులో లేక డిప్యూటీ జనరల్ మేనేజరు, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి పోస్టు వారి ఆఫీసు లోను లేక డిప్యూటీ జనరల్ మేనేజరు, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజన్, గోదావరి ఖని పోస్టు వారి ఆఫీసులలో లేక ఆఫీసు వేళలో ఈ క్రింది సంతకపుదారునికి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

టెండరు డిపాజిటు రు. 75—00
టెండరు డాకుమెంటు వెల రు—00
వివరములు: సైకిళ్లకు, రిక్షాలకు పైపులకు వెంబడి పెట్టు సరఫరాచేయుట.

(సం.) ఎస్. వెంకటేశ్వరరావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి.

విజయవాడమున్సిపాలిటీ

వేలం నోటీసు

Rc A1-2654/74 Dt. 15-3-74

1. 1974—75 సంవత్సరమునకు (1) అన్ని మునిసిపల్ మార్కెట్లలో రుసుము వసూలుచేసుకొనుహక్కున్నూ (2) కజేలారునుకు వసూలుచేసుకొనుహక్కున్నూ (3) సూయజ్‌ఫారం స్టాలులో గడ్డికొనుకొని అమ్ముకొనుహక్కున్నూ (4) సూయజ్‌ఫారం దెలువలకు ప్రవహించు అధికమురుగు నీటిని ఉపయోగించుకొను హక్కున్నూ (5) మునిసిపల్ హద్దులలో ఏలూరు రోడ్ ప్రక్కన 271/1—2 నెంబరు నుండి 272/2—3 నెంబరు వరకున్నూ, మచిలీపట్నం—హైదరాబాద్ రోడ్డు ప్రక్కన 39/7—8 నెంబరు నుండి 41/2—3 నెంబరు వరకున్నూ వున్న చిరతచెట్ల ఫలసాయము అనుభవించు హక్కున్నూ (6) కృష్ణలంక జామతోటలోని జామకాయల చెట్ల ఫలసాయము అనుభవించు హక్కున్నూ, (7) మునిసిపల్ ఆవరణలోని స్థలములో క్యాంటీను నడుపుకొనుహక్కున్నూ (8) లజపతినగర్‌లో ట్రీట్‌మెంటు ప్లాంట్ క్రింద వున్న స్థలములో గడ్డికోసుకొను హక్కున్నూ ది: 26—3—1974 ఉదయం 11—00 గంటల నుండి మునిసిపల్ ఆఫీసు అవరణ (జవాహర్‌లాల్ నెహ్రూ బిల్డింగ్స్)లో మునిసిపల్ కమీషనర్‌గారిచేగాని లేక వారి అధికారమునొందిన యితర అధికారిచేగాని బహిరంగముగా వేలముచేయబడును. అనగా వంగువో తదుపరి తేదీలలో వేలము పాడిగింపబడును.

వేలమునకు సంబంధించిన షరతులు ధరావతుసొమ్ము వివరములు మునిసిపల్ ఆఫీసు నుండి పనివేళలలో దరఖాస్తు చేసి పొందవచ్చును.

(సం) జి. పి. రావు,
కమీషనరు మరియుస్పెషల్ ఆఫీసరు.

కాకినాడ మున్సిపాలిటీ

Roc. A6/2045/74 Dt. 12-3-74

టెండరు నోటీసు

1974—75 సం.నకు జంతువులకు, సైకిళ్లు వగైరాలకు ఉద్యోగించుటకై నెంబరుప్లేట్లను సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లను కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు ఇన్‌ఛార్జి, కాకినాడ మున్సిపాలిటీ వారిచే లేక వారి ప్రతినిధిచే 31.3.1974 సా: 4 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా: 4—30 గంటలకు తెరువబడును. టెండరు డిపాజిటును మునిసిపల్ ఫండ్ లో 31-3-74 సా 4 గంటలలోగా జమ చేసి టెండరుదారు టెండర్లు, వాటి ఖరీదు 30—3—74 సా: 4 గంటలోపుగా చెల్లించి, ఈ క్రింది సంతకపుదారుని నుండి పొందవచ్చును. ఇతర వివరములను యేరు రోజుల్లోనైనను, పని వేళలో ఈ క్రింది సంతకపుదారు ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

టెండరు డిపాజిటు రు. 75—00
టెండరు డాకుమెంటు వెల రు—00
వివరములు: సైకిళ్లకు, రిక్షాలకు పైపులకు నెంబరు ప్లేట్లు సరఫరాచేయుట.

(సం.) ఎస్. వెంకటేశ్వరరావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి.

జ్యోతిష్యము

12 నెలలకు జరిగే జాతకఫలితములున్ను మీకు అవసరమైన 3 ప్రశ్నలకు జవాబులు, మీ వంశపారంపర్యంగా ఉన్న కేరళ జ్యోతిష శాస్త్రరీత్యా నివరములు వ్రాసి రు. 2.75లు వి. పి. చేయబడును. ఒక పండు పేరు, సుమారు వయసు, కార్డు వ్రాసే తైం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. పి.ఎస్.రెడ్ జ్యోతిషి, పెద్దూరివారిలోటు, గుంటూరు—1.

ఖమ్మం మునిసిపాలిటీ

వేలం ప్రకటన

Roc. No. 1449/A3-74

మునిసిపల్ కూరగాయల మార్కెట్లలో అవరణలో గల షెడ్డు నం. 3, 5, 6, 8, 9, 10, 11, 12, 13 మరియు మునిసిపల్ క్వాంటీస్ దక్షిణప్రక్కనగల రెండు షెడ్డులను 5 సంవత్సరముల పాటు నెలవారీ అద్దెకు యివ్వబడుకునాను ది: 29.3.1974 శుక్రవారం సాయంత్రం 4—00 గంటలకు మునిసిపల్ ఆఫీసులో వేలము చేయబడును. వేలములో పాల్గొనువారు ప్రతిపాదన రు. 50—లు ధరావతు చెల్లించవలయును. మిగతా వివరములకు ఆఫీసు పనివేళలయందు మునిసిపల్ కార్యాలయమునకు సంబంధించి వివరములు తెలుసుకొనవచ్చును.

(సం.) హాఫీజుమహమ్మద్‌ఖాన్,
కమీషనర్ అండ్ స్పెషల్ఆఫీసరు,

పి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (E & M) ఉద్యోగానికి ఒకదానికి దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలెక్ట్రికల్) మద్రాసు ఏరియా నుండి ఆహ్వానించడమైనది. (పోస్టు ఆఫ్ రిజర్వుడు)

జీతం: రు.210—4—222—ఇబి—4—250 (గ్రేడు పే స్కేలు) అర్హతలు: పి. పి. 3 ఫేస్ ఇండక్షన్ మోటర్లు మరియు వివిధ రకముల ఎలెక్ట్రికల్ పంపు సెట్లను మామూలుగా పనిచేయించుట, మెయింటెనెన్సు పరిజ్ఞానములో 3 సంవత్సరముల ప్రత్యక్ష అనుభవము వుండవలెను. వయసు: 21 నుండి 30 సంవత్సరముల మధ్య. (షెడ్యూలు కులమువారు, షెడ్యూలు తెగలకు 5 సంవత్సరములవరకును, హరిజన్ స్త్రీలకు గుర్తించిన యుద్ధ సర్వీసు మరియు అర్హత్వం కలిగినవారికి అదనంగా యివ్వబడు 3 సంవత్సరములు కలిపి వయోపరిమితి సడలింపబడును)

ఇంటర్వ్యూకు పిలిచినప్పుడు టి.ఎ. కొన్నబడును. ఏ ఉద్యోగమునకు దరఖాస్తు చేస్తున్నది వివరములు, దరఖాస్తు కవరుమీద స్పష్టంగా వ్రాసి ఈ ఆఫీసుకు 25 మార్చి 1974 తేదీలోగా అందునట్లు పంపగలరు.

davp. 635(1242)73

పంచాయితీ కార్యాలయం, చావలి

టెండరు నోటీసు

Roc No. 39/74 Dt. 10-3-74

గుంటూరుజిల్లా చావలి గ్రామపంచాయితీ నందు పొలములతోను, గ్రామములతోను మట్టితోను, రోడ్లు వేయుటకును మరియు పంచాయితీ పంచనిల్ల టాంకులకు రిపేర్లు చేయుట మరియు రంగులు వేయుటకు అయిన ఎస్టిమేట్లు మొత్తము రు. 12000 లకు 25.3.74వ తేదీన మధ్యాహ్నం గం. 3—00 గంటల వరకు పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. అదే రోజున 3.30 గంటలకు హాజరయిన టెండరుదార్లు సమక్షమున టెండర్లు తెరువబడును టెండరు దారుడు నూటికి రు. 5 చొప్పున ధరావతు చెల్లించి టెండరును దాఖలు చేసుకొనవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

(సం.) నాగినేని మాధవరావు,
స్పెషల్ ఆఫీసరు.

రాజకీయాలకు దూరంగా వుండండి: విద్యార్థులకు ముఖ్యమంత్రి హితవు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

వరంగల్, మార్చి 17 : విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనటంవలన వారి విద్యకు, ఉద్యోగావకాశాలకు దెబ్బలగులుతుంది కాబట్టి వారు రాజకీయాలకు దూరంగా వుండాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సలహాయిచ్చారు. స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సమావేశంలో శ్రీ వెంగళరావు ప్రసంగించారు. సభకు కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. కోటీశ్వరరావు అధ్యక్షత వహించారు.

స్థానికపోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ గుంటూరులోని కేంద్రంలో సమావేశం ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయగలమని హామీ యిచ్చారు. ఈ కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని శ్రీ ఎన్. సంజీవరెడ్డి కోరారు.

జిల్లా పరిషత్ సమావేశంలో శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ, ఏప్రిల్ నెల నుండి షెడ్యూల్ కులాల కుటుంబాలకు యిళ్ల స్థలాలు కేటాయించగలమని తెలియజేశారు.

హనుమకొండ గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రికి శాసన సభ్యుడు శ్రీ ఉపార్కర్ తదితరులు స్వాగతం చెప్పారు. మహిళా మండలం తరపున శ్రీమతి కనకలక్ష్మిగారు (ఎం. ఎల్. సి.) స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ ఎస్. ఎతిరాజరావు ప్రసంగించారు.

పోతన్న స్మారకమందిరానికి శ్రీ వెంగళరావు నిన్న శంకుస్థాపన చేశారు.

—:o:—

అపరాధపు వడ్డీలు: ప్రభుత్వానికి కైకలూరు సమితి విజ్ఞప్తి

కైకలూరు, మార్చి 17: గత సమరంలు నుండి అపరాధపు వడ్డీలు చెల్లించిన రైతులకు అపరాధపు వడ్డీని వాపసు చెల్లించుటకు ఉదారతతో పరిశీలించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ కైకలూరు సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

సమితి కార్యాలయంలో జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు అధ్యక్షత వహించారు.

31—3—74 వ తేదీలోగా ప్రభుత్వ బుణములు చెల్లించినవారికి అపరాధపువడ్డీ మినహాయింపు యివ్వాలి. కాని ప్రభుత్వ ఉత్పత్తులు అలస్యంగా యిచ్చినందువలన చెల్లించిన అపరాధపు వడ్డీని వాపసు యిచ్చుటకు పుష్టమైన ఉత్పత్తులు లేనందువలన జీ. ఓ. రాకముందు చెల్లించిన రైతులు నష్టానికి గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఉదారతతో ఈ విషయాన్ని పునరాలోచించి 'స్పెషల్ డ్రైవ్' మొదలు పెట్టిన నాటినుండి చెల్లించిన రైతులకు అపరాధపు వడ్డీ క్రింద కట్టిన మొత్తమును వాపసు యిచ్చి చేయవలసినదిగా ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

అంతకు ముందు, గవెడు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన శ్రీ పరసా ఆదిశేషు సమితి సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.

బి. డి. ఓ. శ్రీ బి. చంద్రరావు సూచనలు, యిచ్చుటివరకు వసూలైన బుణాలను గురించి వివరించుతూ, మార్చి ఆఖరులోగా పూర్తిగా వసూలు చేయుటలో సహకరించవలసినదిగా సమితి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

ట్యూటర్, డిమాన్‌స్ట్రేటర్ల సమస్య: మంత్రి హామీ

వీరాలు, మార్చి 17: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయాల ప్రాంతాలలోని 1200 మంది ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు సర్వీసులను క్రమబద్ధం చేయాలని కోరుతూ రాష్ట్ర రక్షణ, భవనాల శాఖ మంత్రి శ్రీ సి.హెచ్. వెంకటరావు మొన్న 9 వ తేదీన ఇక్కడ ఒకవినతిపత్రం సమర్పించబడింది.

ఈ సమస్య పరిష్కారానికి తాను శాయశక్తులా కృషి చేయుగలనని మంత్రి హామీ యిచ్చారు.

మంత్రి స్థానిక వి. ఆర్. ఎస్., వై. ఆర్. ఎస్ కళాశాల సభలో మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీ జి. శివరామప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. జగదీశ్వరరావు నివేదిక సమర్పించారు. శ్రీ డి. ఆర్. కె. హనుమంతరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

జంట నగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, మార్చి 17: జంటనగరాలలోను, ఉస్మానియా విశ్వవిద్యాలయ పోలిసుస్టేషను పరిధిలో గల ప్రాంతంలోను యీ నెల 17 నుంచి 24వ తేదీ వరకు నిషేధాజ్ఞలను విధిస్తూ పోలీసు కమీషనరు ఉత్తర్వు జారీ చేశారు.

అగ్నిబాధితులకు పాపులర్ గ్రూప్ సహాయం

విజయవాడ, మార్చి 17 : విజయవాడ హనుమాన్ పేట అగ్ని బాధితులకు పాపులర్ గ్రూప్‌సంస్థలవారు కుటుంబానికి 5 కిలోల బియ్యం, అరకిలో కందిపప్పు చొప్పున 400 కిలోల బియ్యం, 40 కిలోల కందిపప్పు పంచి పెట్టారు.

వివాహాలు

విజయవాడ, మార్చి 17: స్థానిక సెంట్రల్ స్థాయిలో ఏజంట్ శ్రీ టి. శ్రీనివాస మూర్తి కుమార్తె కుమారుడు చి. రామకృష్ణకు శ్రీ ఎ. పి. కె.ఎస్. ఎస్. శాస్త్రి కుమార్తె చి. సౌ. గాయత్రికి నిన్న ఇక్కడ శ్రీ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణమండపంలో వైదికంగా వివాహం జరిగింది.

* * *

గుడివాడ, మార్చి 17 : శ్రీ కొర్రపాటి సూర్యనారాయణరావు (బిల్లా పరిషత్ రిటైర్డ్ డిప్యూటీ సెక్రటరీ) పుత్రిక చి. సౌ. బంగారి నాగాయలంక వాస్తవ్యులు శ్రీ కొటారు శ్రీ రామచంద్రమూర్తి పుత్రుడు చి. రాధాకృష్ణ ప్రసాదుకు ఇవ్వ బమీ గోకవరంలో శుభవారు 13 న వివాహం జరిపారు.

క్రిమిహారిణులు

అన్ని రకములైన పెప్టైడ్స్ మరియు ఇన్‌జెక్షన్స్ మా వద్ద సరసమైన లభించును. వివరములకు వ్రాయండి.
Cliffton & Jacks,
6-A. Taylors Road,
Kilpauk, Madras-10.

స్వేచ్ఛాజీవి

"మనదేశంలో అకలి కడుపులు, నిరుద్యోగులు ఉన్నంతవరకు త్రిప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి" — గాంధిజీ. అవును బాపూజీ కలలను గన్న రామరాజ్యం ఎక్కడుంది ?
ఉచిత వివరాలకు
పి. బి. 1588,
సికింద్రాబాద్ - 500003.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ పోస్ట్స్. సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

రవ ఫ్లోర్, శాస్త్రి భవన్. 35, వాడోస్ రోడ్, మద్రాస్—6.

టెండరు నోటీసు

No. CED/CNE/145 Dt. 1-3-1974

శ్రీహరికోట రేంజి, (శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌యందు యీ క్రింద వివరించిన పనులు చేయుటకు ఇటువంటి రకము మరియు పరిమాణము, పనులందు అనుభవమరులైన కంట్రాక్టర్లనుండి ఇండియా ప్రెసిడెంటు తరపున సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము	టెండరు డాకుమెంట్ల ఖరీదు	పని పూర్తి చేయుకాలం
1.	శ్రీహరికోట యందు "ఏజ్" — హౌసింగ్ కాలనీ నిర్మాణము. యీ క్రింది వానికి సివిల్, ఇంటర్నల్ పి. హెచ్. పనులు చేయుట.	రు.	రు.	రు.	
	(గ్రూప్ ఏ: (2, 3, 4, 7 & 8 వర్గముల నివాస గృహములు మరియు గారేజీలుమొత్తం 272 నివాసగృహములు.	65.00 లక్షలు	20000	100 + ఎస్. టి.	21 నెలలు
	(గ్రూపు: బి (3, 4, 7 మరియు 8 వర్గముల నివాసగృహములు మరియు గారేజీలుమొత్తము 267నివాసగృహములు)	75.00 లక్షలు	20000	100 + ఎస్.టి.	21 నెలలు
	(గ్రూపు సి: (7 & 8 వర్గముల నివాస గృహములు మొత్తము, 450 నివాసగృహములు)	70.00 లక్షలు	20000	100 + ఎస్.టి.	21 నెలలు

గమనిక: టెండర్లు తమ యిచ్చుటకు ఒక గ్రూపునకు లేక అన్ని గ్రూపులకు తమ కొటేషనుల పంపుటకు స్వతంత్రము కలిగియున్నారు. అన్ని గ్రూపులు ఒకేఒక టెండరుకు యిచ్చుటకు లేక ఒక్కొక్క గ్రూపు విడివిడిగా వేరువేరు టెండరుకు యిచ్చుటకు యీ డిపార్టుమెంటువారు అధికారములను రిజర్వు చేసికొనియున్నారు.

షరతులు మరియు టెండరు డాకుమెంట్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ పోస్ట్స్, 6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, వాడోస్ రోడ్, మద్రాసు—6 ఆఫీసునుండి పని దినములలో ఏనాడైనా ఉ. 10 గం. ల నుండి సా. 4 గంటలవరకు తేది 15—3—74 నుండి 16—4—74 వరకు పైన తెలుపబడిన నిర్ణీత ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచినవారు పై తరహా మరియు పరిమాణము గల పనులు చేయుటకు తగిన సాంకేతిక అర్హతనైజేషనల్ స్థోమత గలిగియుండునట్లు ఋజువును టెండరు డాకుమెంట్లకై పంపు దరఖాస్తునకు జతపరచవలెను.

సదరు టెండర్లు. ది. 20—4—74 మ. 2—30 గంటల వరకు కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సి. ఇ. డి., డి. ఒ. ఎస్. 6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, వాడోస్ రోడ్, మద్రాసు—600006 వారికే అందుకొనబడి, అదేదినం సా. 3 గం. కు వారి ఆఫీసునందు వారిచే హాజరైవున్న టెండరుదార్లు, లేక వారి ప్రతినిధులు ఎదుట తెరువబడును.

టెండరు డాకుమెంట్లయందు వివరించినట్లు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము టెండరుతో జతపర్చవలెను. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముతో పంపని టెండరు నిరాకరించబడుచున్నది. ఏ కారణములను తెలుపకనే, దాఖలైన టెండర్లలో యే టెండరునైనా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు యీ డిపార్టుమెంటు అధికారము కలిగియున్నారు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు

ఇపుడు దేశంలోకంతటికి ఎక్కువ ఎగుమతి చేయబడుతున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లు మీకు సులభంగా దొరుకుతున్నాయి!

రైతు దేశానికి వెన్నెముక. అతను దేశానికి అన్నదాత. అతనికి అధిక ఆహారోత్పత్తికి అంతర్జాతీయ నాణ్యతతో విదేశాలలోకూడా వాడబడుతూ ప్రశంసలందుకున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లు కావాలి. ఎగుమతి చేయబడు ఎన్‌జిఇఎఫ్ మోటార్లకు దేశంలో సరఫరా చేయబడుతున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లకు వీనమంతైనా నాణ్యతలో భేదంలేదు. ఎన్‌జిఇఎఫ్ మోటార్లు నిర్విరామంగా నిరాటంకంగా చిరకాలం పని చేస్తాయి. ఇవి పంపులకు శ్రేష్ఠమైనవి. అందుకే ఎన్‌జిఇఎఫ్ మోటారు రైతుకు ఆప్తమిత్రుడు.

NGEF LTD LICENSERS AND AGENTS OF AEG West Germany
ఎన్‌జిఇఎఫ్ లిమిటెడ్ ఎఇజి పశ్చిమ జర్మనీ

హెడ్ ఆఫీసు: పోస్టుబాక్స్ 3876, బెంగుళూరు-560 038
ఫ్యాక్టరీ: బైయ్యప్పనహళ్లి బెంగుళూరు-560 038
ఎక్స్‌పోర్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్స్ 6794, బెంగుళూరు-560 002
ప్రాజెక్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్స్ 3876, బెంగుళూరు-560 038
సేల్స్ ఆఫీసులు: పోస్టుబాక్స్ 6832, బెంగుళూరు-560 002 ■ పోస్టుబాక్స్ 6279, బొంబాయి-400 011 ■ పోస్టుబాక్స్ 762, మద్రాసు-600 008 ■ పోస్టుబాక్స్ 633, న్యూ ఢిల్లీ-110 001 ■ పోస్టుబాక్స్ 9122, కలకత్తా 700 016.

ఆంధ్రప్రదేశ్‌నందు అనుమతించబడిన డీలర్లు: యునైటెడ్ అగ్రో ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 147— రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, [illegible] నల్గొండ, ఖమ్మం జిల్లాలకు) ఇ. కృష్ణారావు & బ్రదర్స్, అల్లూరి సీతారామరాజు రోడ్, [illegible] పట్టణం—4 (విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు), శ్రీ సి. ఎస్. రెడ్డి 40 / 441—4, కైఫుల్లాపేట్ రోడ్, కర్నూలు (అనంతపూరు, కర్నూలు, కడప జిల్లాలకు)

ఫోలిటియాన్ కాంబి

ప్రతిపై వచ్చే అన్ని చీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టే, తక్కువ విషప్రమాణం గల కీటకనాశని

● మిక్సు క్లోయర్లతో తడ్డాలకు పిచికారి.
● ప్రత్తికాయను తొలిచే పురుగులను, ప్రత్తిపై వచ్చేఇతర చీడ పురుగులను పెంచనే అరికట్టుటయే కాక, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తుంది.
● పత్రతెగులను రాలియదు.

ఫోలిటియాన్ కాంబిలో ప్రత్తిపై వాడే రెండు శక్తి వంతమైన క్రిమినాశక మందులు—

ఫోలిటియాన్ (పెన్‌ఫ్రొపియన్), డి.డి.టి.లు కలవు. అందుచేతనే 'కాంబి'ప్రోడక్టులు వుంటే మిశ్రగుణము అన్ని రీతుల పున్నాయి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

NSF

వేలం నోటీసు

1973–74 సంవత్సరములందు కేంద్ర సంస్థ కేంద్ర మా ఫ్యాక్టరీ ఫారములందు ఉత్పత్తి చేయబడిన విత్తన పరి (Kapas) యూ క్రింద పరికరాలలో, తేది 29 మార్చి 1974 సా. 3గం లకు, షాపర్‌నగర్, నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌నందలి ఫ్యాక్టరీ సెంట్రల్ ఆఫీసులందు బహిరంగవేలము ద్వారా విక్రయింపబడును.

1. R 4 ప్రతి .... 950 క్వింటాల్లు.
2. MCU 5 ప్రతి .... 750 క్వింటాల్లు.

ఇందులో ఆసక్తిగలవారు యీ వేలము అమ్మకమునకు స్వయంగా రావచ్చును. లేక ఈ వేలంలో పాట పెట్టుటకు పూర్తి అధికారము గల ఆమ ప్రతినిధులను పంపవచ్చును. పాటలో పాల్గొనదలచినవారు పాటలో పాల్గొనుటకు ముందుగా డిపాజిట్ ఒకటికి రు. 100 వంతున డిపాజిట్ క్రింద చెల్లించవలెను. విజయము పొందిన పాటదారు పాట ముగిసిన వెంటనే క్వింటాల్ ఒకటికి మరొక రు. 100 డిపాజిట్ చేయవలెను. లేనిచో మరునటి బ్యాంకింగ్ దినము ముగియు లోపున డిపాజిట్ మొత్తము అమ్మకపు